అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్ ప్రక్రియను పర్యవేక్షణ

విశాలాంధ్ర-తాడేపల్లి: తాడేపల్లి యుపీహెచ్సీలో పలు సచివాలయలలో ప్రభుత్వం క్షయవ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా గురువారం అడల్ట్ బీసీజీ వాక్సినేషన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్ర మంలో ముఖ్యఅతిథిగా స్టేట్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ ప్రశాంత్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి విచ్చేసి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. 18 సంవత్స రాలు పైబడిన వారికి, పొగ త్రాగేవారికి, షుగర్ వ్యాధిగ్రస్తులకు బీసీజీ వ్యాక్సినేషన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆశా వర్కర్స్ ఇంటిం టికి వచ్చి వ్యాక్సినేషన్‌కు అర్హులైన వారిని గుర్తించడం జరుగుతుందన్నారు. ఆరోగ్య కేంద్రంలో ప్రతి గురువారం వ్యాక్సినేషన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో తాడేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శాంత కుమారి, సీహెచ్ గురు కుమార్, అంగన్వాడి ఆశావర్కర్లు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహ స్వామి దేవాలయాన్ని సందర్శించిన సుప్రీంకోర్టు జడ్జి

విశాలాంధ్ర-మంగళగిరి: శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయాన్ని గురువారం ఎగువ సన్నిధి దిగువ సన్నిధిలను సుప్రీంకోర్టు న్యాయమూర్తి సిటీ రవికుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో రామకోటి రెడ్డి ఘన స్వాగతం పలికారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తికి ప్రత్యేక దర్శనం చేపించి తీర్థప్రసాదాలను అందజేశారు.

అభ్యుదయ భావాలకు నిలువుటద్దం శివరామకృష్ణారావు

విశాలాంధ్ర-తెనాలి : బాల్యం నుండి అభ్యుదయ భావాలతో మెలు గుతూ, జీవితాంతం అందరికీ సహాయ సహకారాలందించిన స్నేహశీలి యిమ్మడి శివరామకృష్ణారావు అని ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి, ఇండియన్ సొసైటీ ఫర్ కల్చరల్ కో-ఆపరేషన్ అండ్ ఫ్రండ్‌షిప్ (ఇస్కఫ్) సంయుక్త ఆధ్వర్యం లో గురువారం గాంధీనగర్ ఇస్కఫ్ సమావేశ హాలులో శివరామకృష్ణ సంస్మరణ కార్యక్రమం జరిగింది. సభకు సీపీఐ కొల్లిపర మండల కార్యదర్శి తుంగా బాలస్వామి అధ్యక్షత వహించారు. నాట్యమండలి జిల్లా అధ్యక్షులు బొల్లిముంత కృష్ణ మాట్లా డుతూ శివరామకృష్ణారావు అందరితో కలసి మెలసి తిరుగుతూ కమ్యూ నిజం భావాలను పుణికి పుచ్చుకున్నారన్నారు. ఆయన కుమారునికి కూడా ప్రపంచ కమ్యూనిస్టు పేరు పావెల్‌ను పెట్టి తన అభిమానాన్ని చాటుకు న్నారని చెప్పారు. సమసమాజ నిర్మాణాన్ని కోరుకునే మంచి మనిషి శివరామకృష్ణారావు అని ఆయనకు జోహార్లర్పించారు. యిమ్మడి శివరామకృష్ణా రావు స్వగృ హంలో గురువారం కుమారుడు యిమ్మడి పూర్ణపావెల్ ఆధ్వర్యంలో సంస్మరణ కార్యక్రమం జరిగింది. మిత్రులు, స్నేహితులు, బంధువులు విశేషంగా పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు ముప్పవరపు భాగ్యలక్ష్మి, W/o. వెంకటేశ్వరరావు, R/o.చమళ్ళమూడి గ్రామం, పత్తిపాడు(మం),గుంటూరు జిల్లా అను వారి నుండి తగు సమాచారం పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా,నా క్లయింటు తన దిగువ షెడ్యూలు దాఖలా ఖాళీ స్థలం యొక్క లింక్ దస్తావేజు ప్రత్తిపాడు సబ్-రిజిస్ట్రార్ నెం.896/1960 తేది.25.05.1960ను ఫొటోస్టాట్ కాపీలు పొందుటకు తీసుకెళ్ళు క్రమములో గురజాల పట్టణం లోని బస్-స్టాండ్ సెంటర్ నందు ది.02.05.2024న పోగొట్టు కోవడమైనది, నా క్లయింటు సదరు దస్తావేజును ఎంత వెతికి ననూ దొరికియుండలేదు. కావున ఈ పబ్లిక్ నోటీసు ద్వారా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, సదరు పై చెప్పబడిన విక్రయ దస్తావేజు నెం.896/1960 తేది.25.05.1960 ఎవరి కైన దొరికిన యెడల ఈ నోటీసు తేది నుండి ఏడు రోజులలోపు నా క్లయింటును వారి మొబైల్(9701702099) ద్వారా సంప్రదించగలరు లేక ఈ క్రింది చిరునామాలో సంప్రదించి అయిన ఇవ్వవలసిందిగా కోరడమైనది.

షెడ్యూలు:గుంటూరు డి॥.ప్రత్తిపాడు సబ్.డి॥. చమళ్ళమూడి గ్రామ పంచాయతి, చమళ్ళమూడి గ్రామ డి.నెం.194 రులో డోర్ నెం.4-86రు నకు సమీపమున చ.గ108.1లు ఖాళీ స్థలమునకు హద్దులు.తూర్పు: అక్కి వెంకటేశ్వర్లు, గంగాధరరావు గారల అస్తి. అ.25.9లు, దక్షిణం:కుర్రా వెంకట్రావు గారి స్థలము, అ.36.6లు, పడమర:పంచాయతి బజారు.అ.29.6లు, ఉత్తరం: పంచాయతి బజారు.అ.34.6లు.

సయ్యద్ మహమ్మద్ ఖాసీమ్, అడ్వొకేట్, కొత్తపేట, వినుకొండ. సెల్:9030214799.

ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు సిద్ధం : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జిల్లాలో సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపుకు ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నట్టు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాకు తెలిపారు. గురువారం వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులు, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీసీ సమావేశ మందిరం నుంచి జిల్లా ఎన్నికల అధికారి వేణుగోపాల్ రెడ్డి, గుంటూరు తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తీ చేకూరితో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపుకు ఆచార్య నాగార్జున యూనివర్సిటీలోని నాలుగు బ్లాక్ లలో జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు, గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన ఈవీఎం, పోస్టల్ బ్యాలెట్ ఓట్లు లెక్కింపుకు కౌంటింగ్ హాల్స్‌లో అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయటం జరిగిందన్నారు. కౌంటింగ్ హాల్స్‌లో ఇంటర్నెట్ సౌకర్యం కోసం లీజ్డ్ లైన్లు ఏర్పాట్లు రెండు రోజుల్లో పూర్తి అవుతుందన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం కౌంటింగ్ హాల్స్, స్ట్రాంగ్ రూమ్స్ వద్ద పూర్తిస్థాయిలో భద్రత ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి మంగళ గిరి నియోజకవర్గంలో 40 మంది అభ్య ర్థులు పోటీలో ఉన్నారని, ఓట్లు లెక్కింపు 22 రౌండ్లు ఉన్నందున రాత్రి 8 గంటలకు కౌంటింగ్ పూర్తి అయ్యే అవకాశం ఉందని, మిగతా నియోజకవర్గాలు సాయంత్రం 4 గంటలకే కౌంటింగ్ పూర్తి అవుతుంద న్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు లెక్కింపుకు సంబంధించి పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా టేబుళ్లు ఏర్పాటు చేయటం జరిగింద న్నారు. ఓట్లు లెక్కింపుకు సంబంధించి మొదటి ర్యాండమైజేషన్ ద్వారా ఉద్యోగులను శిక్షణకు కేటాయించటం జరిగిందని, మే 2, 28 తేదీలలో మొదటి శిక్షణను ఇవ్వనున్నట్లు తెలిపారు. జూన్ 2వ తేది రెండవ ర్యాండమైజేషన్ చేసి కౌంటింగ్ సిబ్బం దికి అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా రెండవ విడత శిక్షణ ఇవ్వనున్నట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాకు జిల్లా ఎన్నికల అధికారి వేణు గోపాల్ రెడ్డి వివరించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా, గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ ఏఆర్వో భీమారావు, ఐటీ నోడల్ అధికారి రఘు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని కార్మికులు ధర్నా

విశాలాంధ్ర-మంగళగిరి: మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్‌యూనియన్ మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థకమిటీ ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా జరిగింది. పెండింగ్ లో ఉన్న జీతాలను చెల్లించాలని, సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ ధర్నా కార్యక్రమం జరిగింది. క్లాప్ ఆటో డ్రైవర్లకు వేతనాలు వెంటనే చెల్లించాలని కార్మికులు డిమా ండ్ చేశారు. అనేక పర్యాయములువినతిపత్రం అందజేసి నప్పటికీ అధికారులు సమస్యలను పరిష్కరించ లేదని సీఐటీయూ నాయకులు ఎస్ ఎస్ చంగయ్య విమర్శించారు. వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వై కమలాకర్, మున్సిపల్ యూనియన్ నాయకులు సీహెచ్. శివపార్వతి, ఎం.నరసింహారావు, సి.స్వామి, వి.అరుణ, ఎం.తిరుపతమ్మ, పి.వెంకటేశ్వర్లు, వై.దుర్గారావు పాల్గొ న్నారు. అనంతరం అసిస్టెంట్ కమిషనర్‌కు వినతిపత్రం చేశారు.

కౌంటింగ్ ప్రక్రియ వివరాలు తెలిపిన జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర-మంగళగిరి: మంగళగిరి అసెంబ్లీ నియోజకవరంలో ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు, వారి ఏజెంట్లకు కౌంటింగ్ ప్రక్రియ పై వివరాలను రిటర్నింగ్ అధికారి జిల్లా సంయుక్త కలెక్టరు జి.రాజ కుమారి గురువారం మంగళగిరి కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో తెలియజేశారు. జూన్ 4వ తేదీన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో సివిల్, మెకానికల్ బ్లాకు, రూమ్ నెంబరు - 206, మొదటి అంతస్తు నందు కౌంటింగ్ జరుగునని, కౌంటింగ్ ప్రక్రియ ఉదయం 8 గంటలకు ప్రారంభం జరుగుతు oదని తెలిపారు. ఉదయం 6.30 గంటల కల్లా ప్రతి ఒక్కరు కౌంటింగ్ హాలునకు చేరుకొనవలెనని, అలానే మొబైల్ ఫోన్లు లోపలకు అనుమతింపబడవని, కావున అందరూ అభ్యర్థులు కౌంటింగ్ ఏజెంట్లు ఎన్నికల సిబ్బందికి సహకరించాలన్నారు. తదుపరి రిటర్నింగ్ అధికారి వారి కార్యాలయం నందు స్ట్రాంగ్ రూములో భద్రపరచిన పోస్టల్ బ్యాలెట్‌ను కౌంటింగ్ రోజునకు ఒకరోజు ముందు జూన్ మూడో తేదీ సాయంత్రం అభ్యర్థులు, ఎలక్షన్ ఏజెంట్ల సమక్షంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నందు సివిల్ మరియు మెకానికల్ బ్లాకు మొదటి అంతస్తునందు రూమ్ నెం.216 లో భద్రపరచడం జరుగుతుందని, కౌంటింగ్ హాల్‌లో ఈవీఎం ఓట్ల లెక్కింపుకు 14 టేబుల్స్, పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుకు 3 టేబుల్స్, ఈటిపిబిఎస్ లెక్కింపుకు 1 టేబుల్‌ను ఏర్పాటు చేయడం అయినదని, టేబుల్ వారీగా కౌంటింగ్ ఏజెంట్లను నియమించుకోవలసిందిగా కోరారు. ఈ సమావేశంలో అభ్యర్థుల తరఫున ఏజెంట్లు పాల్గొన్నారు.

తప్పనిసరిగా రిజిస్టర్ చేయించుకోవాలి

- డీఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : జిల్లాలో ఉన్న అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు తప్పనిసరిగా రిజిస్టర్ చేయిం చుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ (డీఎంహెచ్ఓ) డాక్టర్ కె. విజయలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దంత వైద్యశాలలు, లేబరేటరీలు, స్కానింగ్ సెంటర్లు, సరోగసీ సెంటర్లు, సంతాన సాఫల్య కేంద్రాలు తప్పనిసరిగా రిజిస్టర్ చేయిం చుకోవాలని ఆదేశించారు. అలాగే రిజిస్టర్ చేయిం చుకున్న వారు నిర్ణీత సమయంలో రెన్యువల్ చేయిం చుకోవాలని సూచించారు. అలా చేయని పక్షంలో అల్లోపతి, గర్భస్థ లింగ నిర్ధారణ, నిరోధక, సరోగసీ, ఏఆర్‌టీ యాక్ట్‌ల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. చట్ట ఉల్లంఘన తీవ్రతను బట్టి పై సెంటర్లను సీజ్ చేయడం జరుగుతుందన్నారు.

VASTU HOUSING FINANCE

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్
యూనిట్ 203 & 204, 2 వ అంతస్తు, "ఎ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సేవ్రి (వెస్ట్), ముంబై 400015. మహారాష్ట్ర.
సిఐఎన్ నం. : యు65922ఎంహెచ్2005పిఎల్‌సి272501

స్వాధీనత ప్రకటన (స్థిర ఆస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్టు చట్టం -2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు-2002 నిబంధన 9తో చదివే సెక్షన్ 13(12) కింద అతనికి సంక్రమించిన అధికారాలను ఉపయోగించి వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకందారు ఈ కింద పేర్కొన్న రుణగ్రహీతలకు సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోగా సంబంధిత నోటీసులో పేర్కొన్న బకాయిలను తిరిగి చెల్లించవలసిందిగా ఈ కింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. రుణగ్రహీతలు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పైన పేర్కొన్న చట్ట నిబంధనల్లో నిబంధనల 9తో చదివే సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు ఈ కింద వివరించిన షెడ్యూల్ ఆస్తిని స్వాధీనం చేసుకోవడమైనది. ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని,ఈ ఆస్తితో ఏ ఒప్పందాలైనా ఈ కింద పేర్కొన్న మొత్తం బకాయి మరియు దానిపై వడ్డీ, వ్యయాలు మొదలైనవాటి కొరకు వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ బ్రాంచ్ చార్జికి లోబడి వుందునని ప్రత్యేకించి రుణగ్రహీత , హామీదారు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

వ. నం.	రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు మరియు లోన్ ఎకౌంట్ నం.	డిమాండ్ నోటీసు తేదీ మొత్తం బకాయి	ఆస్తి యొక్క వివరాలు	స్వాధీనత రకం & తేదీ
1	లేటు బ్రహ్మం కొల్లి (మరణించారు) చట్టబద్ధ వారసులందరి ద్వారా (రుణగ్రహీత), ప్రవంతి కొల్లి, భర్త లేటు బ్రహ్మం కొల్లి (సహ-రుణగ్రహీత మరియు మరణించిన రుణగ్రహీత చట్టబద్ధ వారసురాలు), తిరుపతిరావు కొల్లి, లేటు బ్రహ్మం కొల్లి యొక్క సోదరుడు (సహ- రుణగ్రహీత మరియు మరణించిన రుణగ్రహీత చట్టబద్ధ వారసుడు), బద్రీనారాయణ కొల్లి, లేటు బ్రహ్మం కొల్లి తండ్రి (సహ- రుణగ్రహీత మరియు మరణించిన రుణగ్రహీత చట్టబద్ధ వారసుడు), అక్కమ్మ కొల్లి లేటు బ్రహ్మం కొల్లి యొక్క తల్లి (సహ-రుణగ్రహీత మరియు మరణించిన రుణగ్రహీత చట్టబద్ధ వారసురాలు), లక్ష్మీ చౌదరి లేటు బ్రహ్మం కొల్లి కుమారుడు (గార్డియన్ ద్వారా మరణించిన రుణగ్రహీత చట్టబద్ధ వారసుడు), దేవిత లేటు బ్రహ్మంకొల్లి కుమార్తె (గార్డియన్ ద్వారా మరణించిన రుణగ్రహీత చట్టబద్ధ వారసురాలు) LP0000000020019	20-జనవరి-24 16-జనవరి-24 నాటికి రూ.593217	గుంటూరు జిల్లా, పిన్‌కోడ్: 522413, పిడుగురాళ్ల మున్సిపాలిటీ, దుర్గమ్మ బజార్, రెవిన్యూ వార్డ్ నం:1-162, అసెస్మెంట్ నం: 1132000303, బ్లాక్ నం:1, పిడుగురాళ్లలో 117.09 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న డి.నం.577/ఎ	లాంఛన ప్రాయ స్వాధీనత తేదీ: 22-మే-24

తేది: 24.05.2024
ప్రదేశము: గుంటూరు
అధీకృత అధికారి
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

Jocil Limited (A Subsidiary of The Andhra Sugars Limited)
CIN : L28990AP1978PLC002260
Factory & Registered Office : DOKIPARRU, GUNTUR - 522 438, A.P.
Ph: 0863 2290190 • Fax : 0863 2290090 • Email : jocil@jocil.net • Web : www.jocil.in

EXTRACT OF STANDALONE AUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER AND YEAR ENDED 31-03-2024

(₹ in Lakhs)

Sl. No.	Particulars	Quarter Ended Audited 31-03-2024	Quarter Ended Unaudited 31-12-2023	Quarter Ended Audited 31-03-2023	Audited / Year Ended 31-03-2024	Audited / Year Ended 31-03-2023
1.	**Total Income from Operations**	18341.51	17292.91	20078.75	75715.69	92166.79
2.	Net Profit/(Loss) for the period (before Tax, Exceptional and /or Extraordinary items)	260.12	(422.02)	357.01	264.65	1274.28
3.	Net Profit/(Loss) for the period before Tax (after Exceptional and/or Extraordinary items)	260.12	(422.02)	357.01	264.65	1274.28
4.	**Net Profit/(Loss) for the period after Tax (after Exceptional and /or Extraodinary items)**	169.34	(315.80)	313.15	172.73	999.54
5.	Total Comprehensive Income for the period [Comprising Profit/(Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	387.51	(289.04)	(45.28)	640.22	452.71
6.	Equity Share Capital	888.12	888.12	888.12	888.12	888.12
7.	Reserves (excluding Revaluation Reserve)				20169.77	19751.58
8.	**Earnings Per Share of Rs.10 each - Basic and Diluted (Before and after extraordinary items) (Not annualised)**	1.91	(3.56)	3.53	1.94	11.25

Notes :
1. The above is an extract of the detailed format of Quarterly Standalone Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly Standalone Financial Results are available on the Stock Exchange Website www.nseindia.com, and on the company's website www.jocil.in.
2. The Board of Directors recommended for the approval of the shareholders for payment of dividend at Rs.1.50 per equity share of the face value of Rs.10 each for the financial year ended 31st March, 2024. The aggregate amount of dividend payable on 88,81,150 equity shares is Rs.1,33,21,725.

Dokiparru
23-05-2024

For and on behalf of the Board of Directors
J. MURALI MOHAN
Managing Director
(DIN : 00114341)

Election Notification

In terms of Board Resolution dated **10-04-2024** of the Eluri Co-operative Urban Bank Ltd., Brodipet, Guntur, I am appointed as Election Officer to conduct elections to 2 Directors of Board of The Eluri Co-op. Urban Bank Limited, Guntur.

Therefore, all the members of The Eluri Co-op. Urban Bank Ltd., are informed that the elections will be conducted on the following lines :

01) Name of the Bank : The Eluri Co-op. Urban Bank Ltd., 4/11, Main Road, Brodipet, Guntur. (Regd. under APMACS Act 30 of 1995)
02) Directors to be elected : 2
03) The area of constituency as specified in the bye-laws from which the members are to be elected : General
04) Term of the Board of Directors : As per Bye-law No. 30 (B)
05) The qualifications if any specified in the bye-law for eligibility for membership of the Board. :
1) Shall have been a member of the bank at least one year preceding the date of elections.
2) Shall have attended one General Body meeting preceding the elections.
3) Shall not possess any disqualification as Specified in the bye- law No. 31 and APMACS Act, 1995.
06) Date, Place and Time between which nomination forms are available : **28-05-2024** - The Eluri Co-op. Urban Bank Ltd., Door No.5-37-175, 4/11, Brodipet, Guntur **from 11.00 A.M. to 2.00 P.M.**
07) Date, Place and Time between which nominations will be received. : **28-05-2024** - The Eluri Co-op. Urban Bank Ltd., 4/11, Brodipet, Guntur **from 11.00 A.M. to 5.00 P.M.**
08) Date, Place and Time at which nomination papers will be scrutinized. : **29-05-2024, 11.00 A.M.** in Eluri Co-op. Urban Bank Ltd., 4/11, Main Road, Brodipet, Guntur.
09) Date, Place and Time at which list of valid nominations will be published. : **29-05-2024**, Immediately after Scrutiny of nominations The Eluri Co-op. Urban Bank Ltd., 4/11, Main Road, Brodipet, Guntur.
10) Date, Place and Time at which withdrawal of nominations received. : **30-05-2024** before 5.00 P.M. in Eluri Co-op. Urban Bank Ltd., 4/11, Brodipet, Guntur.
11) Date, Place and Time at which final list of valid nominations will be published : **30-05-2024** at 6.00 P.M. in the Eluri Co-op. Urban Bank Ltd., 4/11, Main Road, Brodipet, Guntur.
12) Date, Place and Time of Poll : **07-06-2024** from 8.00 A.M. to 2.00 P.M. in the Premises of The Eluri Co-op. Urban Bank Ltd., 4/11, Main Road, Brodipet, Guntur.
13) Date and Place for declaration : **07-06-2024** Immediately after counting the votes at The Eluri Co-op. Urban Bank Ltd., 4/11, Main Road, Brodipet, Guntur.
14) Nomination Fee. : ₹ 500/- (Rupees Five Hundred only)

Place : Guntur,
Date : 24-05-2024

(Sd) P.S.Chakravarthy, B.Com., BL.,
Advocate & Election Officer
The Eluri Co-operative Urban Bank Ltd.,
4/11, Main Road, Brodipet, Guntur.

Note :
1) Nomination forms will be issued free of cost by the Election Officer on a written request.
2) The person filing nomination and the proposers should be the members of the bank as per the list Published by the Election Officer.
3) The election of the directors will be conducted as per the A.P. Mutually Aided Co-op. Societies Act, 1995 and the bye-laws of the bank.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

కౌంటింగ్ ఉద్యోగులకు శిక్షణ : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జిల్లాలో సాధారణ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు నియమించిన కౌంటింగ్ సూపర్‌వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ కోసం గురువారం కలెక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, గుంటూరు తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరితో కలసి ఎన్ఐసీ పోర్టల్ ద్వారా మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించి ఉత్తర్వులను జనరేట్ చేశారు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు, ఓట్ల లెక్కింపుకు ఏర్పాటు చేసిన 245 టెబుల్స్‌కు అవసరమైన కౌంటింగ్ సూపర్ వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లు రిజర్వుతో కలిపి మొత్తం 973 మంది ఉద్యోగులకు శిక్షణ ఉత్తర్వులను జనరేట్ చేశారు. ఈవియం ఓట్లు లెక్కించే కౌంటింగ్ సూపర్ వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లకు మే 27వ తేది రెండు షిఫ్టలలోనూ, పోస్టల్ బ్యాలెట్ ఓట్లు లెక్కింపు చేసే కౌంటింగ్ సూపర్ వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లకు మే 28వ తేది ఉదయం ఒకషిఫ్ట్‌లో కలక్టరేట్‌లోని ఎస్.ఆర్. శంకరన్ హాల్‌లో కౌంటింగ్ పై మొదటి విడత శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా, తాడికొండ నియోజకవర్గ ఆర్ఓ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గంగరాజు, పొన్నూరు నియోజకవర్గ ఆర్ఓ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మి కుమారి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జియంసి అదనపు కమిషనర్ కె. రాజ్యలక్ష్మి, ఎన్నికల మ్యాన్ పవర్ నోడల్ అధికారి శైలజ, ఐటీ నోడల్ అధికారి రఘు, గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ ఏఈఆర్వో బీమారావు, మురళి కృష్ణ పాల్గొన్నారు.

బుద్ధుని మార్గం అనుసరణీయం

- జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : నేడు భారతదేశం ఎదుర్కొంటున్న అనేక సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక సమస్యల పరిష్కారానికి బుద్ధుని మార్గం అనుసరణీయమని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి తెలిపారు. గురువారం గుంటూరులోని విజేత కాన్సెప్ట్ స్కూల్‌లో బుద్ధ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుద్ధుని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి సెంటర్ ఫర్ సోషల్ సైకాలజీ అధ్యక్షులు ప్రొఫెసర్ ఎన్.అరవింద్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ బౌద్ధ మతం నేడు ప్రపంచంలో నాలుగో మతంగా కొనసాగుతుందని, ప్రపంచ జనాభాలో ఏడు శాతం మంది బౌద్ధ ధర్మాన్ని ఆచరిస్తున్నారన్నారు. బుద్ధుని బోధనలో పంచశీల ముఖ్యమైందని, ప్రాణహాని చేయరాదని, దొంగతనం చేయరాదని, అబద్ధమాడరాదని, వ్యభిచారంను నివారించాలని, మత్తు పానీయాలను నిరోధించాలని 2,600 సంవత్సరల క్రితమే పేర్కొన్నాడని తెలిపారు. దు:ఖం మానవ సహజమని, దానికి కారణం కోరికలని, వాటిని అధిగమించడానికి అష్టాంగ మార్గాన్ని ఆచరించాలని గౌతమ బుద్ధుడు ప్రబోధించాడన్నారు. ప్రొఫెసర్ ఎన్. అరవింద్ మాట్లాడుతూ సరైన జ్ఞానాన్ని పొంది దానిని ఆచరించడం ద్వారా పుట్టుకతో సంబంధం లేకుండా ప్రతి మనిషి బుద్ధుడులా జీవించాలన్నారు. సామాజిక ఈ కార్యక్రమంలో డి.దేవరాజ్, ఓ.నారాయణరెడ్డి, మధు, వెలగపూడి లక్ష్మణరావు, బత్తుల కోటేశ్వరరావు, రామమోహనరావు, బత్తుల కృష్ణయ్య, సేతు రామేశ్వర రెడ్డి, టి.వీరయ్యలతోపాటు వివిధ విద్యా సంస్థలకు చెందిన ఈదర గిరీష్, ఎం.విజయలక్ష్మి, కొరటాల శ్రీవల్లి, ప్రసాద్ మరియు మహిళా నేతలు వై.సమత, కె.పావని, ఎం.పద్మరాణి తదితరులు పాల్గొన్నారు.

వాహన సేవలన్నీ VAHAN పోర్టల్ ద్వారా మాత్రమే పొందాలి

- గుంటూరు ఉప రవాణా కమిషనర్ షేక్.కరీం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు ఆర్టీఏ జిల్లా పరిధిలో వాహనాలకు సంబంధించిన అన్ని కార్యకలాపాలైన వాహన బదిలీలు, చిరునామా మార్పు, ఫిట్నెస్ సర్టిఫికెట్స్, పర్మిట్లు, ఎన్ఓసీ, ట్యాక్స్ చెల్లింపులు తదితర సేవలన్నీ విధిగా VAHAN పోర్టల్ ద్వారా మాత్రమే పొందాలని గుంటూరు ఉప రవాణా కమిషనర్ షేక్.కరీం గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్టీఏ సేవలు ఇప్పటి వరకు E-Pragathi software ద్వారా జరుగుతున్నాయని, జాతీయ రహదారి శాఖ ఆధ్వర్యంలో ఉన్న VAHAN AND SARATHIతో అనుసంధానం జరిగిన నేపథ్యంలో వాహన యజమానులందరూ VAHAN పోర్టల్ https:// pariva han.in/ parivahan/ ద్వారా లాగిన్ అయ్యి తమకు కావాల్సిన సేవలు పొందా లని ఆయన కోరారు. వాహనాలకు సంబంధించిన సేవలకు ఏవైనా ఇబ్బం దులు తలెత్తిన వాహన యజమానులు గుంటూరులోని డీటీసీ కార్యాల యం నందు ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌ను సంప్రదించాలని షేక్.కరీం వెల్లడించారు.

ప్రజల ప్రేమాభిమానాలు వెల్లకట్టలేనివి

- పుట్టినరోజు వేడుకల్లో నూరి ఫాతిమా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తనపై నియోజకవర్గ ప్రజలు చూపిస్తున్న ప్రేమాభిమానాలను వెలకట్ట లేనివని గుంటూరు తూర్పు నియోజక వర్గ వైసీపీ అభ్యర్థి షేక్.నూరి ఫాతి మా అన్నారు. నూరి ఫాతిమ జన్మదిన వేడుకల్లో భాగంగా స్థానిక 8వ డివిజన్ వైసీపీ నాయకులు యిర్రి సాయి, 57వ వైసీపీ నాయకులు

నాగుల్ మీరా, ఖాదర్‌ల ఆధ్వర్యంలో గురువారం మంగళదాస్ నగర్ మెయిన్ రోడ్ వద్ద..పాత గుంటూరు పార్క్ నందు నూరి ఫాతిమా పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కటింగ్ చేసి పంచిపెట్టారు. నూరి ఫాతిమా పేదలకు చీరలు, దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. స్థానిక కార్పొరేటర్లు యిర్రి ధనలక్ష్మి, పఠాన్ రిహాన, వార్డు అధ్యక్షులు నూర్‌ఖాన్, వైసీపీ నాయకులు, పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **FARHA BEGUM** (Old Name), W/o. **NZAM ABUBAKAR**, Resident of Door No.8-1-88, Buchaiah Thota, 3rd Lane, Near Janda Chettu, Guntur, Guntur District - 522001, Andhra Pradesh. I have changed my name as **SHAIK FARHA BEGUM** (New Name) W/o. **NZAM ABUBAKAR**. Hereafter my name is known as **SHAIK FARHA BEGUM** (New Name) W/o. **NZAM ABUBAKAR.**

CHANGE OF NAME

I, **JALADI SAINIVASARAO** (Old Name), S/o. **JALADI VENKATA SUBBARAO**, Resident of Door No.40-3-139, Near Hanuman Temple, Sitaram Nagar 1st Lane, Guntur, Guntur District - 522001, Andhra Pradesh. I have changed my name as **JALADI SRINIVASARAO** (New Name) S/o. **JALADI VENKATA SUBBARAO**. Hereafter my name is known as **JALADI SRINIVASARAO** (New Name) S/o. **JALADI VENKATA SUBBARAO.**

CHANGE OF NAME

I, **JALADI HEMANTH SATWIK** (Old Name), S/o. **JALADI SRINIVASARAO**, Resident of Door No.40-3-139, Near Hanuman Temple, Sitaram Nagar 1st Lane, Guntur, Guntur District - 522001, Andhra Pradesh. I have changed my name as **JALADI HEMANT SATVIK** (New Name) S/o. **JALADI SRINIVASARAO**. Hereafter my name is known as **JALADI HEMANT SATVIK** (New Name) S/o. **JALADI SRINIVASARAO.**

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

74 మందిపై బైండోవర్ కేసులు : జిల్లా ఎస్పీ మలికా గార్గ్

విశాలాంధ్ర.- నరసరావుపేట : పల్నాడు జిల్లాలో ఎన్నికల సందర్భంగా జరిగిన పరస్పర దాడులకు సంబంధించి సిట్ కేసులలో గురువారం 13 మందిని అరెస్టు చేశామని పోలింగ్ తేదీన, పోలింగ్ తేదీకి ముందు, పోలింగ్ తర్వాత జరిగిన కేసులకు సంబంధించి ఎప్పటి వరకు 54 మందిని అరెస్టు చేశామని జిల్లా ఎస్పీ మల్లికా గార్గ్ అన్నారు. ఎన్నికల అల్లర్లకు సంబంధించి పోలీసులు చేపట్టిన చర్యలను ఎస్పీ కార్యాలం ప్రకటన విడుదల చేసింది. ఎన్నికల నేరాలలో గురువారం ఒక్కరోజే 9 మందికి 41 నోటీస్ ఇవ్వడం జరిగినదని, నరసరావుపేట సబ్ డివిజన్లో ఒకరిని, సత్తెనపల్లి సబ్ డివిజన్లో 46 మందిని గురజాల సబ్ డివిజన్లో 27 మందిని బైండోవర్ చేయడం జరిగినదని మొత్తం 74 మందిని బైండోవర్ చేయడం జరిగినదని పేర్కొన్నారు. నరసరావుపేట సబ్ డివిజన్లో 5 గురిపై రౌడీషీట్స్ ఓపెన్ చేయడం జరిగింది. ఒక వెహికల్ని సీజ్ చేయడం జరిగిన దని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడు తూ ప్రజల యొక్క శాంతిభద్రత లకు విఘాతం కలిగిస్తే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ మల్లికా గార్గ్ హెచ్చరించారు.

ఇద్దరు అధికారులను సస్పెండ్ చేసిన కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట: మాచర్ల నియో జకవర్గం (101) పాల్వాయి గేటు, రెంట చింతల మండలంలోని 202వ పోలింగ్ స్టేషన్‌లో ఎన్నికలు విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇద్దరు అధికారులను జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి శ్రీకేష్ బి లత్కర్ సస్పెండ్ చేశారు. పాల్వాయి గేటు పోలింగ్ బూత్ ప్రిసైడింగ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించిన సత్తెనపల్లి జి.జె.సి జూనియర్ కాలేజ్ జూనియర్ లెక్చరర్ పి వి సుబ్బారావు, పోలింగ్ ఆఫీసర్/అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించిన వెంకటాపురం జిల్లా పరిషత్ హైస్కూల్లో స్కూల్ అసిస్టెంట్ షేక్ షహనాజ్ బేగంలు సాధారణ ఎన్నికలలో భాగంగా ఎన్నికల విధులను ఉల్లంఘించిన నేపథ్యంలో విధుల నుంచి తొలగించినట్లు జిల్లా ఎన్నికల అధికారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

జీవీ విజయాన్ని కాంక్షిస్తూ పాదయాత్ర

విశాలాంధ్ర-వినుకొండ : నారా చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వా లని వినుకొండ అసెంబ్లీ నియోజక వర్గ కూటమి అభ్యర్థి జీ.వి ఆంజనే యులు అత్యధిక మెజార్టీతో ఘన విజయాన్ని కాంక్షిస్తూ అభిమానులు వినుకొండ నుండి శ్రీశైలం పాదయాత్ర చేసి శ్రీ శ్రీశైల మల్లికార్జున స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జీవీ అభిమానులకు శ్రీశైలంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

బ్యానర్ల, వాల్ పోస్టర్ల ప్రచారం

విశాలాంధ్ర-తాడికొండ: జూన్ మాసంలో పలు విద్యాసంస్థలు పున ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆయా విద్యా సంస్థలు బ్యానర్ల , వాల్ పోస్టర్ల ప్రచారాన్ని ముమ్మ రం చేశాయి. పలు విద్యా సంస్థలకు చెందిన బ్యానర్లు, వాల్ పోస్టర్లు గ్రామాలలో దర్శనమిస్తు న్నాయి. ఎల్కేజీ నుండి పీజీ వరకు వివిధ కోర్సు లకు సంబంధించిన బ్యా నర్లు, వాల్ పోస్టర్లు వెలిశాయి. గ్రామాలలో ప్రధాన సెంటర్లు, కూడళ్ళలో ఇవి దర్శనమిస్తున్నాయి. కొందరు కరపత్రాలు ద్వారా తమ ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. తమ విద్యాసంస్థల్లో అన్ని సౌకర్యా లతో పాటు తక్కువ ఫీజులు, రాయితీ అంటూ ప్రకటనలు గుప్పిస్తున్నారు. ఫలితాల మాట ఎలా ఉన్నా ప్రచారం మాత్రం బాగా జరుగుతుంది. ఇప్పటికే పలు విద్యా సంస్థలకు చెందిన టీచర్లు గ్రామాలలో ప్రచారం నిర్వహిస్తు న్నారు. ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు గ్రామాలలో ప్రచారం కొనసాగిస్తున్నారు.

ఘనంగా చౌడేశ్వరీ దేవి అమ్మవారి కొలువులు

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండల కేంద్రమైన రొంపిచర్లలో వేంచేసియున్న శ్రీ చౌడేశ్వరీ దేవి అమ్మవారి ఆలయంలో గురువారం కొలుపులు కార్యక్రమం ఘనంగా ప్రారంభమైనాయి. ఆలయంలో అమ్మవారిని ప్రత్యేకముగా, అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు, అలంకరణ పూజలు నిర్వహించారు. గ్రామస్థులు, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. రెండు రోజుల పాటు జరిగే అమ్మవారి కొలుపులలో భాగంగా మొదటి రోజున ఆయుధ పూజా నిర్వహించారు. స్థానిక చెరువుకట్ట సెంటర్లో గల మంచినీళ్ళ బావి దగ్గర అమ్మవారి ఆయుధాలకు పూజ నిర్వహించారు. అనంతరం గ్రామంలో కనకతప్పెట్లతో, సన్నాయి మేళాలతో చెక్క భజనతో, అమ్మవారి గేయాలు ఆలపిస్తూ సాగిన ఊరేగింపు గ్రామస్థులను విశేషముగా ఆకట్టుకుంది. గ్రామంలో గల తొగట వీర క్షత్రియ కులస్తుల ఆధ్వర్యంలో అమ్మవారి కొలుపుల కార్యక్రమాలు జరుగుతున్నాయి.

అంబేద్కర్ ఆర్మీ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుద్ధుని జయంతి

విశాలాంధ్ర-మంగళగిరి: మంగళగిరిలోని ఎస్సీ /ఎస్టీ రైట్అండ్‌యాక్ట్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆర్మీ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం మంగళగిరి మండల పరిషత్ ఆవరణలో గల, స్వర్గీయ కారుమంచి వెంకటసుబ్బయ్య చౌదరి ఉద్యానవనంలో ఉన్న గౌతమ బుద్ధిని విగ్రహం దగ్గర బుద్ధుని 2568వ జయంతి కార్యక్రమం జరిగింది. తొలుత బుద్ధిని విగ్రహం చుట్టూ పార్కులో ఉన్న వాకర్సు అందరూ కలిసి ఆయన విగ్రహం దగ్గర పూలు వేసి ఆయనకు ఘనంగా జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అందరూ బుద్ధం శరణం గచ్ఛామి..సంఘం శరణం గచ్ఛామి అనే.. బుద్ధుని సూక్తిని స్మరిస్తూ, ఆయన ఆశయాలను, మార్గాలను అనుసరించాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆర్మీ ట్రస్ట్ చైర్మన్ కారుమంచి రామారావు, సభ్యులు బూసి గోవిందరాజు, గంజి వెంకయ్య, రిటైర్డ్ ఆర్టీసీ ఎంప్లాయ్ రామకృష్ణారావు, బ్యాంక్ రిటైర్డ్ ఎంప్లాయ్ శివ దాసు, తదితరులు పాల్గొన్నారు.

ఓట్ల లెక్కింపునకు అలసత్వం వహిస్తే కఠిన చర్యలు : కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట: ఓట్ల లెక్కింపు కేంద్రాలలో ఏర్పాట్లు ప్రకధ్బందీగా చేయాలని, ఓట్ల లెక్కింపు ప్రక్రియలో సిబ్బంది అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు చేపడతామని, పార్లమెంటు అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సిబ్బందిని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి శ్రీకేష్ బి లత్కర్ అన్నారు. జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి లత్కర్, జిల్లా ఎస్పీ మలికా గార్గ్‌తో కలిసి పట్టణ పరిధిలోని కాకాని వద్దగల జేఎన్టీయూలో కాలేజీ లోని ఓట్ల కౌంటింగ్ కేంద్రాలలో ఏర్పాట్లను నిశితంగా పరిశీలి ంచారు. కలెక్టర్ మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. లెక్కింపు ప్రక్రియలో పాల్గొనే సిబ్బందికి అన్ని వసతులు ఏర్పాటు చేశారా లేదా వివరాలు అడిగి తెలుసుకున్నారు. కౌంటింగ్ రోజు జేఎన్టీయూ ప్రహరీ గోడ చుట్టూ 100 మీటర్లు వరకు బారికేడింగ్ ఏర్పాటు చేయాలని, 100 మీటర్ల లోపలికి ఏ వాహనాన్ని అనుమ తించకూడదని, డ్రోన్లు ఎగురవేయకూడని అన్నారు. ప్రధాన ద్వారం వద్ద పోలింగ్ ఏజెంట్లను అభ్యర్థులను కౌంటింగ్ సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపల పంపించాలన్నారు. సంబంధిత నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు ముందుగానే కౌంటింగ్ ఏజెంట్లకు, అభ్యర్థులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని కౌంటింగ్ రోజున నిర్వహించవలసిన విధివిధానాల గురించి అవగాహన కల్పించాలన్నారు. జిల్లా ఎస్పీ మలికా గార్గ్ మాట్లాడుతూ ఎన్నికల అనంతరం జరుగుతున్న పరిణామాల మీద ప్రత్యేక నిఘా ఉంచడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా జిల్లాలో ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అనుమానితులను బైండోవర్ చేయడం జరుగు తున్నదని తెలిపారు. ఎన్నికల నియమావళి అమ లులో ఉన్నందున జూన్ ఆరో తేదీ వరకు ఇటు వంటి ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించడం కానీ బాణా సంచాలు కాల్చడం నిషేధమని తెలిపారు. కార్యక్రమంలో మాచర్ల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్, రిటర్నింగ్ అధికారి రమణ కాంత్‌రెడ్డి, సరోజ, ఈవీఎం నోడల్ అధికారి అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న సిట్ దర్యాప్తు

విశాలాంధ్ర-రెంటచింతల: ఎన్నికల రోజు చోటుచేసుకున్న ఘటనపై విచారణ జరిపేందుకు ఏర్పాటైన సిట్ దర్యాప్తు బృందం గురువారం స్థానిక పోలీసు స్టేషన్లో రికార్డులు పరిశీలించారు. సిట్ డీఎస్పీ రమణమూర్తి ఆధ్వర్యంలో పలువురు అధికారులు రెంటాలలో టీడీపీ ఏజెంట్లపై దాడులకు పాల్పడిన వైసీపీ నేతల పేర్లను, గాయపడ్డ ఆరుగురు భాదితులను పిలిపించి ఫిర్యాదులు స్వీకరించారు. పాల్వాయిగేటు ఈవీఎం ధ్వంసం చేసిన అనంతరం మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పోలింగ్ బూత్ ముందుకు వచ్చారు. ఇరువురు మహిళా ఓటర్లను దూషించినట్లు సీసీ పుటేజీలో కనిపించిన చెరుకూరి నాగమణి నుండి ఫిర్యాదు స్వీకరించారు. తువుట, జెట్టిపాలెం ఈవీఎంలు ధ్వంసం చేసిన టీడీపీ, వైసీపీ నేతలను సీసీ పుటేజీలను పరిశీలించారు. అందులో కనిపించిన గ్రామస్థులను గుర్తించేందుకు ఆయా గ్రామాల వీఆర్వో, వీఆర్ఎలను పిలిపించారు. ఘటలనపై దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ రమణమూర్తి వెల్లడించారు.

మాచర్లలో.. భయం... భయం

విశాలాంధ్ర-మాచర్ల: ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలు మాచర్ల పట్టణ వాసులకు భయాందోళన కలిగిస్తున్నాయి. ప్రశాంతంగా జరగాల్సిన ఎన్నికలు ఎన్నడూ, ఎక్కడా జరగని విధంగా టిడిపి, వైసిపి పార్టీల నాయకులు కార్యకర్తలు పరస్పర దాడులకు తెగబడ్డారు. దీంతో మాచర్ల నియోజకవర్గంలోని గ్రామాలు రక్తసిక్తంగా మారాయి. అధికార పార్టీకి దీటుగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలలో ప్రతి సవాళ్లకు దిగారు. కులమతాలకు అతీతంగా జరగాల్సిన ఎన్నికలు పాలకుల పుణ్యమా అని అగ్రకుల సామాజిక వర్గాలు ఉన్న గ్రామాలుగా విభజింపబడ్డాయి. దీంతో గెలుపే లక్ష్యంగా టిడిపి, వైసిపి అభ్యర్థులు గ్రామాలలో ఆధిపత్యాలను కొనసాగించి ఓట్ల రీసైక్లింగ్ కు పాల్పడినట్లు సమాచారం. ఇరు పార్టీల నాయకులు ఎత్తుకు పై ఎత్తులు వేసుకుంటూ గ్రామాలపై దృష్టి సారిం చారు. ముందుగానే పథకం ప్రకారం సామాజిక వర్గాల వారీగా అధికంగా ఓట్లు ఉన్న గ్రామాలను ఆ గ్రామాలలో పోలీసు బందోబస్తు భారీగా నిర్వహించాలని పోలీస్, ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసుకున్నారు. ఈ క్రమంలోనే కొన్ని గ్రామా లలో టిడిపికి అధికంగా ఓట్లు పోలయ్యాయని, మరి కొన్ని గ్రామాలలో అధికార పార్టీకి ఎక్కువగా ఓట్లు పోలయ్యాయని భావించిన ఆయా పార్టీల ప్రత్యర్థులు ఏకంగా ఈవీఎంల ధ్వంశానికి పాల్పడినట్లు సమాచారం.

మాచర్లలో ఉద్రిక్తత : జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఈవీఎం విధ్వంసానికి పాల్పడిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పై కేసు నమోదు, అరెస్టుకు పోలీసులు సిద్ధం అవ్వడంతో పట్టణంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. దీంతో పట్టణంలో ఘర్షణలు జరిగే అవకాశాలు ఉండటంతో పోలీసులు దుకాణాలు మూయించి, 144 సెక్షన్‌ను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నారు. పరిసర గ్రామాల నుండి ప్రజలు పట్టణంలోకి రాకుండా ప్రత్యేక చెక్‌పోస్ట్‌లను ఏర్పాటు చేసి వాహనాలను క్షుణ్ణంగా పరిశీలిస్తు న్నారు. ఏది ఏమైనా గ్రామంలో ఇరు వర్గాలు దాడులకు పాల్పడే అవకాశాలు లేకపోలేదని ప్రజలు బిక్కుబిక్కుమంటూ భయాందోళనలో జీవనం సాగిస్తున్నారు.

బుద్ధుని బోధనలు ఆచరించాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : బుద్ధ జీవిగా మారాలంటే బుద్ధుని బోధనలు తెలుసుకుని ఆచరించాలని రంగస్థల నటుడు, గాయకుడు పి.ఘనశ్యామాచార్యులు తెలిపారు. ఆచరణాత్మకతలతో సమాజాన్ని ప్రభావితం చేసిన బుద్ధుని బోధనల అవసరం నేడుందన్నారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'బుద్ధుని బోధనలు నేటికీ ఆచరణీయమే'అనే అంశంపై చర్చా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఘనశ్యామాచార్యులు మాట్లాడుతూ బుద్ధునికి జ్ఞానోదయం అయిన రోజును బుద్ధ పౌర్ణమిగా, బుద్ధ జయంతిగా జరుపుకుంటున్నామన్నారు. 29 సంవత్సరాల వయస్సులోనే కుటుంబాన్ని వదిలి ప్రపంచంలో ప్రజల కష్టాలకు కారణాలు కనుగొని వాటిని నివారించే సత్యాన్వేషణ బుద్ధుడు సన్యాసం స్వీకరించాడన్నారు. విద్యావేత్త ఆర్వీ సింగరయ్య మాట్లాడుతూ 45 యేళ్ళ పాటు బుద్ధుడు ప్రపంచ వ్యాప్తంగా పర్యటించి తన సత్యమార్గాన్ని, సిద్ధాంతాలను బోధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండా శివరామిరెడ్డి, టి.నారపరెడ్డి, మల్లీశ్వరరావు, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

పిన్నెల్లి కోర్టులో లొంగిపోతారని ప్రచారం

– కోర్టు వద్ద పోలీసుల పహారా

విశాలాంధ్ర-నరసరావుపేట: మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి గురువారం సాయంత్రం నరసరావుపేట కోర్టులో లొంగిపోతారన్న ప్రచారంతో పల్నాడు పోలీసులు అప్రమత్తమయ్యారు. నరసరావుపేట కోర్టు వద్ద పెద్దయెత్తున కేంద్ర బలగాలతో పోలీసులు పహారా ఏర్పాటు చేశారు. రెంటచింతల మండలం పాల్వాయిగేటు పోలింగ్ కేంద్రంలో ఈవీఎంను ధ్వంసం చేసిన కేసులో పిన్నెల్లి ఏ1 నిందితుడిగా ఉన్నారు. ఆయన కోసం ఇప్పటికే ఎస్పీ, డీఎస్పీ ఆధ్వర్యంలో 8 ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. తెలంగాణలోని సంగారెడ్డి సమీపంలో పిన్నెల్లి పోలీసుల కళ్లుగప్పి తప్పించుకున్నారని సమాచారం. ఎమ్మెల్యే కారును గుర్తించి గన్‌మెన్, డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. విదేశాలకు పారిపోకు ండా ఇప్పటికే లుకౌట్ నోటీసులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో పిన్నెల్లి నరసరావుపేట కోర్టులో లొంగిపోవచ్చన్న అనుమానంతో అప్రమత్తమైనట్టు, కేవలం అనుమానం మాత్రమే నని ఎలాంటి సమాచారం లేదని పోలీసు వర్గాలు వెల్లడించారు. అయితే మరోవైపు పిన్నెల్లి ఏపీ హైకోర్టులో ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఎన్నిక సందర్భంగా మాచర్ల నియోజకవర్గంలో జరుగుతున్న సంఘటనలో దేశవ్యాప్తంగా సంచలనం కలిగించగా ఎన్నికల కమీషన్‌కు, పోలీసు శాఖకు సవాలుగా మారాయి.

అక్రమ కట్టడాలపై అధికారులు చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-మంగళగిరి: మంగళగిరిలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి కాలనీ గుంటూరు ఛానల్ సమీపంలో ప్రైమ్ గ్రైండర్ అనే కార్పొరేట్ సంస్థ సహాయంతో దిగువ మధ్యతరగతి ప్రజలను మోసం చేసి దారి లేకుండా ఉన్నట్టు మ్యాప్‌లో చూపించి మోసపూరిత కాగితాలతో అక్రమ కట్టడాలు కట్టి సంస్థలో పెట్టుబడి పెట్టించి ప్రజలను మోసం చేస్తున్నటువంటి శ్రీనివాసరావు అనే వ్యక్తి పై చట్టపర మైన తగిన చర్యలు తీసుకోవాలని కుంచాల కృష్ణ కిషోర్ అధికారులను కోరారు. గురువారం సాయం త్రం నగరంలోని ఐబీఎన్ భవన్ ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కృష్ణ కిషోర్ మాట్లాడుతూ ఆ సంస్థలో పెట్టుబడి పెట్టిన ప్రజలు గమనించి తగు జాగ్రత్త పడాలని కోరారు. అక్రమ కట్టడాల ఆ విల్లాలకు పర్మిషన్ లేదని సిఆర్డిఏ వారు రద్దు చేసి నాలుగేళ్ల అయిందని మీడియాతో చెప్పారు. దానికి సంబంధించిన ఆధారాలు కూడా మీడియా వారికి చూపడం జరిగింది. సమావేశంలో మినిగా ఆంజనేయులు, నక్కా నాగరాజు, కొరగంటి రాజేష్ సుధాకర్‌లు పాల్గొన్నారు.

తెనాలి పురపాలక సంఘ వార్డులలో కమీషనర్

విశాలాంధ్ర- తెనాలి : తెనాలి పురపాలక సంఘం పరిధిలోని 32వ వార్డు, 25వ వార్డులలో తెనాలి మున్సిపల్ కమీషనర్ బి.శేషన్న గురువారం విస్తృతంగా పర్యటిం చారు. పార్కులు, రోడ్లు, కాలువలను పరిశీలి ంచారు. 32వ వార్డులో కొడాలి వీరయ్య మున్సిపల్ పార్కును సందర్శించి అచట ఉన్న పరిస్థితులను తెలుసుకున్నారు. అవసరమైన మరమత్తులను వెంటనే పూర్తి చేయాలని కార్మికులకు సూచించారు. తదనంతరం 25వ వార్డులో సైడుకాలువలను, మంచినీటి సరఫరాను, రోడ్లను పరిశీలించి శానిటేషన్ పను లను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు అసౌకర్యం కలుగజేయ కూడ దని తెలిపారు. పారిశుద్ధ్యంగా కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని చెప్పారు. పరిశుభ్రతే ప్రాముఖ్యంగా పేర్కొన్నారు. అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా రంగనాయకులు స్వామి కళ్యాణోత్సవం



విశాలాంధ్ర-విజయపురిసౌత్: మాచర్ల మండలం అనుపులో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత రంగ నాయకుల స్వామి వార్ల కళ్యాణ మహోత్సవం గురు వారం ఘనంగా నిర్వహించారు. అర్చకులు సుధాకర్ ఆధ్వర్యంలో స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం స్వామి వారికి గణపతి పూజ, పుణ్య వాచనం, నవగ్రహ మండపారాధన నిర్వహించారు. రంగనాయకుల స్వామి కల్యాణ మహోత్సవం లో భక్తులు భారీగా పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్య నిర్వహణ అధికారి వెంకటయ్య, అర్చకులు దత్తు, రాజా, సుధాకర్, కురిమేటి దత్తకుమార్ శర్మ, శ్రీ పాదశర్మ తదితరులు పాల్గొన్నారు.

పోలీసులు ఎవరి ఆధీనంలో పనిచేస్తున్నారో ఈసీ చెప్పాలి : జీవీ

విశాలాంధ్ర-వినుకొండ : రాష్ట్రంలో పోలీసు యంత్రాంగం ఎవరి ఆధీనంలో పనిచేస్తుందో ఇప్పటికైనా ఎన్నికల సంఘం చెప్పాలని వినుకొండ కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులు డిమాండ్ చేశారు. నేరుగా పోలింగ్ కేంద్రంలోకి చొరబడి ఒక ఎమ్మెల్యే అందరూ చూస్తూ ఉండగానే ఈవీఎం పగలగొడితే గుర్తుతెలియని వ్యక్తి అని కేసు నమోదు చేసిన దగ్గర నుండి అతడి పరారీ పరిణామాలన్నీ చూసిన ప్రజలందరిలో ఇవే సందేహాలు నెలకొన్నాయన్నారు. స్వేచ్ఛాయుత, పారదర్శక వాతావరణంలో ఎన్నికల జరిగాయని ఇలాంటి పరిస్థితుల మధ్య ఈసీ ఎలా నమ్మకం కలిగించగలని ప్రశ్నించారు. పాల్వాయిగేటులో ఈవీఎం విధ్వంసం, అనంతర పరిణామాలపై గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఈసీ, పోలీసుల పనీ తీరుపై ఈ మేరకు జీవీ తీవ్ర అసంతృప్తి, ఆవేదన వ్యక్తం చేశారు. ఈవీఎం పగలకొట్టిన రౌడీని పట్టుకోలేకపోవడం ఇంత పెద్దరాష్ట్రం పోలీసు యంత్రాంగానికి, కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో వారిపై అజమాయిషీ కలిగి ఉన్న ఎన్నికల సంఘానికి సిగ్గుచేటు కాదా అని నిలదీశారు. మే 13నే ఈవీఎం ధ్వంసమైందని గుర్తించి, తర్వాతి రోజే కేసులు పెట్టినప్పుడు హౌస్ అరెస్టు నుంచి తప్పించుకున్న వెంటనే పిన్నెల్లి సోదరులను ఎందుకు వెదికి పట్టుకోలేకపోయారో ఈసీ, పోలీసులు సమాధానం చెప్పాలన్నారు. ప్రస్తుత అరెస్టు ప్రయత్నాలకు ముందు రోజే పిన్నెల్లి మీడియాకు ఇంటర్వ్యూలు ఇచ్చినా పోలీసులకే అతడి జాడ తెలియకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారాయన. అలానే నరసరావుపేటలో ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి వందల మంది అనుచరులతో చేతిలో ఇనుపరాడ్లు పట్టుకొని పోలింగ్ రోజు పట్టణంలో తిరుగుతున్నా పోలీసులు ఎందుకు కట్టడి చేయలేదని ప్రశ్నించారు. చేతిలో రాడ్ పట్టుకొని కారెక్కి తొడలు చరిచిన ఎమ్మెల్యేపై సరైన సెక్షన్ కింద కేసు నమోదు చేయలేదని, తెలుగుదేశం అభ్యర్థి అరవిందబాబు కారు దహనం చేసిన దుండగులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవడంలో యంత్రాంగం విఫలమైందని ఆక్షేపించారు. అందుకే కంటి తుడుపు చర్యలు కాకుండా పల్నాడు జిల్లా నూతన ఎస్పీ ఇటువంటి అరాచక శక్తులను కఠినంగా అణిచివేయాలని జీవి డిమాండ్ చేశారు.

పేదల దేవాలయాలే విజ్ఞాన కేంద్రాలు : ఎమ్మెల్సీ లక్ష్మణరావు

విశాలాంధ్ర-పెదనందిపాడు: పేదల దేవాలయాలు విజ్ఞాన కేంద్రాలని ఎమ్మెల్సీ లక్ష్మణరావు అన్నారు. స్థానిక తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రం నందు గత కొంతకాలంగా ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత మహిళ కుట్టు శిక్షణ శిబిరం ముగింపు సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతల సహకారంతో ఇటువంటి శిబిరాలు నిర్వహించడం ద్వారా పేద మహిళలు స్వయంగా ఉపాధి ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం లభిస్తుందన్నారు. ఈ శిబిరానికి ఆర్థిక సహకారం అందించి శిబిరంలో శిక్షణ తీసుకున్న పేద మహిళలను గుర్తించి ఉచితంగా కుట్టుమిషన్ లు అందించిన నాట్స్ అధ్యక్షులు నూతి బాపయ్య చౌదరిని ఆయన అభినందించారు. నూతి బాపయ్య చౌదరి మాట్లాడుతూ నాట్స్ ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాలలోని గిరిజన ప్రాంతాల లో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. నా మాతృభూమి పెదనందిపాడులో ఈ శిబిరం ఏర్పాటు చేసి మహిళలకు తోడ్పడు అందించడం ఆనందాన్ని కలిగించిందన్నారు. గుర్రం జాషువా కన్వీనర్ పాశం రామారావు మాట్లాడుతూ విద్యార్థులకు సైన్స్, లెక్కలు, సోషల్ సబ్జెక్టులలో ట్యూషన్, కంప్యూటర్‌లో శిక్షణ ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామన్నారు. ఈ వేదికపై నూతి బాపయ్య చౌదరిని ఘనంగా సన్మానించి, పేద మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ కన్వీనర్ దొప్పలపూడి రమేష్ బాబు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉప ఎంపీపీ నర్రా బాలకృష్ణ, పారిశ్రామికవేత్తలు దాసరి శేషగిరిరావు, అరవపల్లి కృష్ణమూర్తి, శిక్షకురాలు భారతి, నరిశెట్టి ఆచారి, ప్రసాద్, కాపు సుబ్బారావు, యానాది పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ భవనారాయణ స్వామి రథోత్సవం

విశాలాంధ్ర-పొన్నూరు: సాక్షి శ్రీ భావనారాయణ స్వామి రథోత్సవము గురువారం ఘనంగా నిర్వహించడం జరిగింది. సాక్షి శ్రీ భావన్నారాయణ స్వామి వారు రథోత్సవం ద్వారా పురవీధుల్లోకి రావటంతో భక్తులు పోటెత్తారు. సాక్షి శ్రీ భావనారాయణ స్వామి దేవస్థానం వద్ద నుండి ప్రారంభమైన రథోత్సవం పురవీధుల గుండా కసుక్రరు రోడ్డు శివయ్య రైస్ మిల్ వరకు సాగింది. భక్తులు వందలాదిగా ఆ కార్యక్రమం పాల్గొని తరించారు. రథోత్సవ కార్యక్రమాన్ని తిలకిం చేందుకు భక్తులు రోడ్లపైకి రావడంతో రహదారులు కిక్కిరిసిపోయాయి. రోటరీ, వాసవి లయన్స్ క్లబ్బులు సభ్యులు మజ్జిగ, పులిహెూర, చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. అంజుమన్ కమిటీ సైతం భక్తులకు మజ్జిగ పంపిణీ చేయడం విశేషం.

500 మందిపై బైండోవర్ నమోదు : సీఐ రాంబాబు

విశాలాంధ్ర-సత్తెనపల్లి : సత్తెనపల్లి పరిధిలోని నకరికల్లు,రాజుపాలెం, ముప్పాళ్ళ, సత్తెనపల్లి రూరల్ మండలంలోని 500 మంది పై బైండోవర్ కేసులు నమోదు చేయడం జరిగిం దని రూరల్ సీఐ రాంబాబు తెలిపారు. గురు వారం ఆయన మాట్లాడుతూ బైండోవర్ చేసిన వారిలో కొంతమంది ఎన్నికలకు సంబంధం ఉన్న కేసుల్లో కూడా ఉన్నారన్నారు. ఎన్నికల సందర్భంగా జరిగిన అల్లర్లలో పాల్గొన్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముప్పాళ్ళలో11 మందికి బాండ్స్ అమౌ ంట్ చెల్లించమని తహసీల్దార్ నోటీసులు జారీ చేశారన్నారు. రాజు పాలెంలో కూడా మరో ఐదుగురికి నోటీసులు ఇవ్వడం జరిగింద న్నారు. వారిపై రౌడీషీట్స్ ఓపెన్ చేయనున్నట్లు వెల్లడించారు. మరి కొందరిపై పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేసేందుకు పై అధికారు లకు ప్రపోజల్స్ పంపిస్తున్నట్లు తెలియజేశారు.

బైక్‌లు ఢీ - ఒకరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-సత్తెనపల్లి రూరల్: మండలపరిధిలోని కంటేపూడి గ్రామం వద్ద గురువారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురెదురుగా వస్తున్న బైకులు ఒకరినొకరు ఢీకొని బైక్ పై ప్రయాణిస్తున్న రాజవరపు గోపి (28)అనే వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. గాయాలపాలైన వ్యక్తిని సత్తెనపల్లి ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం బాధితుడిని మెరుగైన చికిత్స కోసం నరసరావుపేట ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు సత్తెనపల్లి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సబ్సిడీ రైతులకు విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర-పెదకూరపాడు: వ్యవసాయ శాఖ ద్వారా 50 శాతం రాయితీ పై పచ్చిరొట్ట విత్తనాలు అయిన జీలుగ, జనుము, పిల్లి పెసర విత్తనాలను ఆయా గ్రామ రైతు భరోసా కేంద్రంలో ఇస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి ఐ శాంతి తెలియజేశారు. చిన్న,సన్న కారు రైతు లకు జీలుగ, జనుము, పిల్లిపెసర విత్తనాలు ఎకరాకు ఒక సంచి ఇవ్వ డం జరుగుతుందని, 5 ఎకరాలు వరకు పరిమితి ఉందని తెలిపారు. జీలుగ, జనము ఒక కేజీ ధర రూ.44లు (10 కేజీల సంచులలో లభ్యమగును). పిల్లిపెసర ఒక కేజీ రూ.67లు (8 కేజీల సంచులలో లభ్యమగును). మండలంలోని విత్తనాలు కావలిసిన రైతులు రైతుభరోసా కేంద్రంలో గ్రామ వ్యవసాయ లేదా ఉద్యాన సహాయకు లను సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగ పర్చుకోవలిసిందిగా మండల వ్యవసాయాధికారి తెలియజేసారు.

అంబటికి హైకోర్టులో చుక్కెదురు

విశాలాంధ్ర-సత్తెనపల్లి : మే 13 మే జరిగిన సార్వత్వ ఎన్నికలలో పోలింగ్ పై మంత్రి అంబటి రాంబాబు ఏపీ హైకోర్టు ను ఆశ్రయించారు. సత్తెనపల్లి నియోజక వర్గంలో 236, 237, 253, 254 వార్డుల్లో రీ పోలింగ్ నిర్వహించా లని పిటిషన్ దాఖలు చేశారు.ప్రతి వాదులుగా ఈసీ, సీఈవో సహా ఐదుమందిని చేర్చారు.ఈ పిటిషన్ను ధర్మాసనం గురువారం విచారిం చింది. ఎన్నికల అనంతరం పోలింగ్ ప్రక్రియలో జోక్యం చేసుకోమని మంత్రి అంబటి వేసిన పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు ఉన్నత న్యాయస్థానం తేల్చి చెప్పింది. గురువారం ఇరుపక్షాల వాదనలు విన్న హై కోర్ట్అంబటి పిటిషన్ కొట్టేసినది రిపోల్ పై అంబటి పిటిషన్ డిస్మిస్ చేసింది. ఎన్నికలు అయిపోయాక జోక్యం చేసుకోలేం అని హై కోర్టు వ్యాఖ్యానించింది.

ఉపాధి హామీ పనులు పరిశీలన

విశాలాంధ్ర-దుర్గి: మండలంలో ముమ్మ రంగా జరుగుతున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పను లను జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ గంగవరపు జోసెఫ్ కుమార్ గురువారం పరిశీలించారు. దీనిలో భాగంగా ఆయన ఓబులేశునిపల్లె గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులు పరిశీలించి, పని ప్రదేశంలో కూలీలతో సమావేశమై సూచనలు చేశారు. కూలీలకు చల్లని మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు. ఆయన వెంట ఏపీడి సురేంద్ర కుమార్, ఎంపీడీ వో, జీఎల్ఎన్ గుప్తా, ఏపీవో.జి.చిన్న వెంకటేశ్వర్లు, సిబ్బంది ఉన్నారు.

విత్తనాల షాపులో తనిఖీ : వ్యవసాయ శాఖ ఏడీప

విశాలాంధ్ర-నరసరావుపేట: పట్టణంలో స్టేషన్ రోడ్‌లో విత్తనాల షాపులను ఏడిప పీ మస్తానమ్మ గురువారం ఆకస్మికంగా తనిఖీలు చేసారు. ఈ తనిఖీలో భాగంగా విత్తనం షాపుల యజమానులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం గుర్తింపు పొందిన విత్తనములు మాత్రమే రైతులకు విక్రయించాలని, డీలర్లు అందరూ సోర్స్ సర్టిఫికెట్స్ కలిగి ఉన్న విత్తనములు మాత్రమే అమ్మాలని, తప్పనిసరిగా రైతు సంతకంతో కూడిన బిల్లు మాత్రమే ఉండాలని, రైతుకి తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ అమ్మితే చట్టపరమైన చర్యలు చేపడతామని హెచ్చరించారు. తప్పని సరిగా బ్లాక్ బోర్డ్‌లో స్టాకు, రేట్లతో కూడిన వివరములు ఉంచాలని సూచించారు. అలా లేనిచో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వేసవి ఉచిత కోలాట శిక్షణ

విశాలాంధ్ర-పెదకూరపాడు: కోలాటం నేర్చుకోవడం ద్వారా మనిషిలోని అన్ని అవయవాల కదలికలతో ఆరోగ్యంగా ఉండ వచ్చని, వయసుతో సంబంధం లేకుండా మహిళలే అధిక సంఖ్య లో కోలాటం నేర్చుకుంటున్నారని సాంప్రదాయ కళలలో కోలాటం ఒక భాగమని పెదకూరపాడు మండల సర్పంచుల సంఘం మాజీ అధ్య క్షులు, బుచ్చయ్యపాలెం గ్రామ మాజీ సర్పంచ్ పరుచూరి పూర్ణచంద్ర రావు అన్నారు. జన చైతన్య సమితి ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రమైన పెద్దకూరపాడులోని కాకతీయ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో కోలాటం మాస్టారు, జనచైతన్య సమితి కార్యదర్శి తుళ్లూరి సాంబశివ రావు ఏర్పాటుచేసిన వేసవి ఉచిత కోలాట శిక్షణను కాకతీయ విద్యా సంస్థల కార్యదర్శి కరస్పాండెంట్ దీవి లలితబాబుతో కలిసి గురువారం ప్రారంభించారు. రోజుకు రెండు నుండి మూడు గంటలు పాటు 40 రోజులు కోలాటం నేర్చు కోవడం పూర్తవుతుందన్నారు. ఈ కార్యక్రమం లో జనచైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్ని బాబు, కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీగంగా కాశీ అన్నపూర్ణేశ్వరి దేవాలయంలో పూజలు

విశాలాంధ్ర-తెనాలి : సుల్తానాబాద్ లోని శ్రీగంగా కాశీ అన్నపూర్ణేశ్వరి సమేత శ్రీ విశ్వేశ్వర స్వామివారి దేవాలయంలో పూజలు గురువారం 11వ వార్షికోత్సవ కార్యాక్రమాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు. ఉదయారంభం నుండి భక్తులు విశేషంగా బారులు తీరి ఆలయ ప్రాంగణంలో విశేష పూజలు నిర్వహిం చారు. శ్రీవిశ్వేశ్వర స్వామివారికి అమ్మవారికి, మహాగణపతికి పూజాధి కార్యక్రమాలు నిర్వహించి తమ భక్తిని చాటుకున్నారు. దేవాలయంలో తాళాల భజనలు భక్తులు నిర్వహించారు. దేవస్థానం వారు భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.